Apoorva Chitra అపూర్వచిత్ర (సినీ నిర్మాణ సంస్థ) సహకారంతో

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

'కౌముది' (www.koumudi.net) వెబ్ మాసపత్రిక
మరియు
'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

రచన ఇంటింటిపత్రిక

# కథల పోటీ - 2011

**బహుమతులు :** *పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500/-*

***అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000/-***

## రచయిత/త్రులకి సూచనలు

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకి పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2011 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలోను, రచన మాసపత్రికలోను ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేది: ఫిబ్రవరి 28, 2011**
**ఫలితాల ప్రకటన: మే 1, 2011**

మీ రచనలు పంపించాల్సిన చిరునామా : రచన మాసపత్రిక
1-9-286/2/P విద్యానగర్, హైదరాబాదు 500 044
లేదా
**KOUMUDI, 4251 Escudo Ct, DUBLIN, CA-94568,USA**
**Email: editor@koumudi.net**

సూచన : ఇ-మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.

**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**

సంపుటి : 10
సంచిక : 11
ఫిబ్రవరి : 2011

# రచన
ఇంటింటిపత్రిక

219

పేజీలు : 100
వెల : ` 25/-

ముఖచిత్రం : 'జ్యోతి' ప్రారంభ సంచిక అట్టహాసం! ముఖచిత్రం : గోపులు

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర) ; హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (అ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

నువ్వే కావాలి
- గొర్రెపాటి శ్రీను 17
అనగనగా ఒక మంచి కథ
అవిటివాడు
- చిలుకూరి దేవపుత్ర 35
ముని (పెద్దకథ)
- ఉప్పునూతుల నరసింహారెడ్డి 38
జ్యోతి (పెద్దకథ)
- యద్దనపూడి సులోచనారాణి 60
ఒంటరి
- లక్ష్మీరాఘవ్ 76

## ప్రత్యేక రచనలు

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 76
కల్పవృక్ష కదనకుతూహలం
- 'అజ్ఞాని' 76

## శీర్షికలు

ఉత్తరరచన 6
పజిలింగ్ పజిల్ – 219
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం – వసుంధర 84
రచనాసమీక్ష – విహారి : సుధామ 89

## సీరియల్ రచనలు

కుబుడి కోసం
- డా. చిత్తర్వు మధు 12
మన ప్రాచీన సాహిత్యం - చరిత్ర
- కవనశర్మ & సత్యశారద 24
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 85
అమెరి 'కాకమ్మ' కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 93

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో .....
ఆర్. శ్రీనివాస్ పెద్దకథ - స్నేహబాంధవి

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం అందరికీ అలవాటే! అలా చెప్పడం, చెప్పించుకోవడం నాకెందుకో చిన్నతనం నుంచీ అంతగా ఇష్టం లేదు. ఆ విధంగా చెబితే 'మీరు మరో సంవత్సరం పెద్దయిపోయారు సుమా' అన్న భావన అంతర్లీనంగా వారికి చేరుతుందేమోనన్న సంకోచం ఎప్పుడూనూ! వయసు శరీరానికేగానీ మనసుకు కాదుగదా! పిల్లలుగా ఉన్నపుడు ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు సరదాగా ఉంటూ కానుకలు తెచ్చిపెడ్తాయిగానీ, వయసు పెరుగుతున్నకొద్దీ ఇలాంటి శుభాకాంక్షలు 'ఏమండోయ్! మీరు మరికొంచెం ముసలాళ్లయి పోతున్నారండోయ్!' అని చెప్తున్నట్లనిపిస్తుందిగదా! దాంతో 'మనం అనుకుని చేయాల్సిన పనులకు సమయం తగ్గిపోతుందిరా బాబూ' అన్న టెన్షన్ మొదలయి – పెరిగిపోయి – ఆ చేయాల్సిన పనుల మీద ఏకాగ్రత దెబ్బతింటుందిగదా!

ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే.....

పదిహేను నెలల క్రితం బాపురమణగార్లు 'జ్యోతి' మాసపత్రిక మా జీవితాల్లో గోల్డెన్ పిరియడ్ – దాన్ని గురించి నాలుగు మాటలు రాయండి ఆనడిగేరు. అబ్బే నేనెంతవాడ్నండీ – ఆ పని చేయడానికి మహామహులున్నారుగదాంటే, ససేమిరా అంటూ ఓ పాఠకుడిగా అప్పటి మీ ఆలోచనలూ, అభిప్రాయాలూ రాయండి – అందుకు మీరే తగినవారని ఫలానా వారూ చెప్పేరు – మా నమ్మకమూ అదే అంటూ ముత్యాలముగ్గు సినీమా గుర్తుకుతెచ్చేరు. ఒక్కరే అయిన వాళ్లిద్దరూ అంటే ఉన్న గౌరవాభిమానాలకుతోడు, 'జ్యోతి' పట్ల ఉన్న ఆపేక్ష కూడా జతకలిసి ఆ ప్రయత్నానికి పురిగొల్పింది. సినిమాల్లో చూపే కాలయంత్రంలో నలభైఏడేళ్లు వెనక్కి వెళ్లి అప్పటి జ్ఞాపకాల్ని రాచిరంపాన పెట్టి ఓ ఐదారు పేజీలు గిలికేసేను. అది కేవలం వాళ్లిద్దరికేగాక 'జ్యోతి'కి కూడా గోల్డెన్ పిరియడ్ అయిన కుర్ర వయసు కాలానికే పరిమితం చేయడం జరిగింది.

ఒక ఝుంఝూమారుతంలా 'జ్యోతి'ని రంగప్రవేశం చేయించిన ఆ సంపాదకవర్గం ఎంతటి గడుసుదంటే తొలిసంచిక 'తొలిమాట'లో మీకు ఫలానా ఫలానా విషయాలు ఇష్టమా అంటూ – అవన్నీ తమకూ ఇష్టమేనంటూ, మీరు ఫలానా ఫలానా వాటిని మెచ్చవచ్చు అంటూ – అవి తమకీ ఇష్టమే అంటూ వినమ్రంగా చెప్పేరు. ఆ విధంగా 'జ్యోతి' ఎలా ఉండబోతోందో చెప్తూనే, తాము గురిచూస్తున్న పాఠకులెవరో చెప్పకనే చెప్పేరు సుస్పష్టంగా! కానీ వాళ్ల అంచనాలను మించి 'జ్యోతి' అన్నిరకాల పాఠకుల హృదయాల్లోనూ చెరగని ముద్ర వేసిందనీ, కుర్రకారులను 'కారు' లెక్కించిదనీ, మిగతా మాసపత్రికలకు స్ఫూర్తి నిచ్చిందనీ అనడంలో ఎటువంటి అతిశయోక్తీ లేదుగాక లేదు! 'జ్యోతి' ప్రారంభ సంచికలో సంచలనాలు సృష్టించనున్న రచయిత్రి రాసిన కథ పేరు 'జ్యోతి' కావడం కేవలం కాకతాళీయమా అన్నది మాత్రం జవాబు దొరకని ప్రశ్న!

'జ్యోతి'కి యాభై ఏళ్లు నిండినప్పుడు – 2013లో – ఈ ఆలోచనలను అందరితో పంచుకుందామనుకున్నాను. అయితే ఈ లోపల ప్రారంభ సంచికలో దాగుడుమూతలాడిన విషయం ఒకటి నలభైయెనిమిదేళ్ల తర్వాత దొరకడంతో దాన్ని అందరితో వెంఠనే పంచుకోవాలన్న ఆతృత ఆపుకోలేక పోవడంచేత ఈ సంచికలోనే ప్రచురిద్దామనుకొన్నాను. కేవలం నా ఆలోచనలు చెప్తే పాఠకులు విసుగెత్తి పేజీలు తిప్పేస్తారేమోనన్న శంకతో, అప్పటి గరం గరం ముంత కింది పప్పు లాంటి రచనలను కొన్నింటిని అక్కడక్కడక్కడా అందుబాటులో ఉంచితే రంజుగా ఉంటుందనిపించింది. దాంతో ఒక సంచికలో కిట్టించాల్సిన 'కిచకిచ'లను చాలా సంచికలకు విస్తరిస్తూ పాఠకులకు అలనాటి 'జ్యోతి' రుచులను అందిస్తున్నాను. మంచి సాహిత్యం పట్ల జిహ్వాచాపల్యం ఉన్నవారందరినీ ఈ షడ్రుచులు తనివితీరా అలరిస్తాయనే ప్రగాఢ నమ్మకం!

*ఈ నాలుగు మాటలూ రాస్తున్నరోజూ, 'జ్యోతి' పుట్టినరోజూ ఒకటే కావడం కేవలం యాదృచ్ఛికం!*

శాయి

**219**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



'ఈయన సామాన్యుడు కాదు!' ప్రత్యేక రచన (జనవరి, 2011 సంచిక) ఎంతగానో బాగుంది. దాసరి సుబ్రహ్మణ్యంగారు జీవించి వుండగా ఆయన గురించి ప్రపంచానికి తెలీని ఎన్నో విశేషాలను వెల్లడించిందీ వ్యాసం. అజ్ఞాతంగా ఉండిపోయిన ఒక్కో రచనా రహస్యమూ దా.సు.గారు చెపుతుంటే – దానికి తన ప్రతిస్పందనను ఊపిరి బిగబట్టి చదివే లాగా, కళ్ళకు కట్టినట్టూ ఆత్మీయ స్పర్శతో రాశారు దాసరి వెంకట రమణగారు. చారిత్రక కర్తవ్యం లాంటి బాధ్యతను ఆలస్యంగా అయినా నిర్వహించినందుకు ఆయనకు అభినందనలు! ఈ సంచిక లోనే రాజశేఖరరాజుగారి వ్యాసం – సుబ్రహ్మణ్యంగారి చెన్నై అద్దె ఇల్లూ, మెడికల్ షాపూ, హోటళ్ళ గురించి వివరిస్తూ ఆయన వ్యక్తిగత ఏకాంత జీవిత వైశిష్ట్యానికి పట్టిన అక్షర నీరాజనం.

డి. వెంకట్రామయ్యగారు తన ఆకాశవాణి అనుభవాల్లో రాసిన సత్యం శంకరమంచి, వాసుదేవమూర్తిల విషాదాంతాలు *'అలా జరక్కుండా ఉంటే'* బాగుణ్ణనిపించాయి. మాడపాటి హనుమంత రావుగారి 1911 నాటి కథ *'నవ నాగరికత'* చదవటం విలక్షణ అనుభూతిని కలిగించింది.

*– సిహెచ్. వేణు (హైదరాబాదు)*

జనవరి సంచిక 'రచన'లో దాసరి వెంకట రమణ 'దాసు'పై వ్యాసం హృద్యంగా ఉంది. మనసు లోతులను తట్టింది.

సుబ్రహ్మణ్యంగారు 1950 దశకంలో ఆంధ్రజ్యోతి – మాస పత్రికలో పోలీసు కథలు దాదాపు 10–15 రాశారు. 'దాసు' పేరుతో అచ్చయినాయి – సంపాదించండి. ఈ పత్రిక చలసాని ప్రసాద్ వద్దా, చక్రపాణి చిన్న కుమారుడు సుధాకరు ఇంటిలోనూ కలవు.

*– డా. వెలగా వెంకటప్పయ్య (తెనాలి*

*'నవనాగరికత'* అంటూ 1914 సం॥ కథని ప్రచురించారు. దానిలోని కొన్ని పదాలకు ఇప్పటి వాళ్ళకు అర్థం కూడా తెలియదు. ఉదాహరణకు రూపాయిన్నర వెలగల హిందూస్థానపు బాపోసులును దొడుగుకొనిన మాత్రమున వచ్చిన లోటేది? ఆ తొడుగుకొన్నది జోడో, చొక్కానో తెలియదు. చిన్న నిఘంటువులో ఈ పదం లేనేలేదు.

ఇకపోతే స్నేహితుడైన ఇంద్రనాథ, జ్ఞాన శంకరుల జీవితం సమానాంతర రేఖపై నడి చింది. ఇంద్రనాథుడు ఎలాగైనా సీమకు పోయి, విద్యను, ధనాన్ని సంపాదించాలనే దృఢ నిశ్చ యముతో నున్నాడు. తన భార్య విద్యలేనిది, అక్షర శత్రువు అని పరిహాసము చేశాడు. నేటి తరంలో కొంతమంది వ్యక్తులకూ ఇది వర్తి స్తుంది. తన స్నేహితుడు, జ్ఞానశంకరుడు, విద్యను ఆపివేసి, నెలకి ఎనిమిది రూపాయల విద్యార్థి వేతనము కూడా పోగొట్టుకున్నాడని నిందించేడు. సీమనించి వచ్చేక, నెలకి ఎనుబది రూపాయల అద్దెకి పచ్చమేడ తీసుకుని, బారిష్టరుగారు స్థిరపడ్డారు. స్నేహితుడిని చూడడానికి ఆపాయింట్‌మెంట్ తీసుకో వలసి వచ్చిన పరిస్థితిని కల్పించేడు. వాని ఆడంబరమును బయట నుంచి చూడవలసి వచ్చింది జ్ఞానవంతునికి! ఇరువది బూట్లు జోళ్లు, వానిని తుడిచి కాపాడుటకు నియమించిన నౌఖరుని చూసి ఈతడ చ్చరువునొందాడు.

జ్ఞానశంకరుడు తన విద్యకు స్వస్తి చెప్పి, భూమిని నమ్ముకొని మామిడితోటను అభివృద్ధి చేసుకున్నాడు. కుటుంబంలోని బాధ్యత లను నిర్వర్తించేడు. తమ్ములిద్దరు ప్రవేశ పరీక్ష యందుగడతేరిరి. కష్టాలను గడతేరినట్లుగా, అప్పుడు పరీక్షలు కడతేరుట – అన్నది వాడుక భాష అన్నమాట.

ఇప్పుడతని ఆదాయము నెలకైదువందలు సమీపించుచున్నను వ్యయములు పోగా రెండు వందలు రూపాయలు మిగులుచున్న వంటే, అప్పటి రోజుల్లో అది చాలా ఎక్కువ. మామిడిపండ్లను పెట్టెలలో పెట్టి బొంబాయికి ఎగుమతి చేస్తున్నాడు కూడా.

ఒకరోజు కృష్ణానందుగారు తోటను చూసి చాలా ఆనందించి, విషయములన్ని తెలుసుకున్నారు. ఇంద్రనాధుని రాక గురించి తెలిపేరు. అప్పుడే జ్ఞానశంకరుడు, బారిష్టరుగారింటికి వెళ్లి, వాని వైభవము చూసేడు (బయటనుంచే నిజంగా స్నేహితులిద్దరు కలుసుకుని ముఖాముఖి మాట్లాడుకున్నచో ఏమైయుండునో చదువరులూహించుకోవాలి).

*– కె. రమణమ్మ (విశాఖపట్నం)*

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. జనవరి, 2011 'రచన'లో ప్రచురింపబడిన* – **'పొగరు పురుగు' – డా. ఎ.సుబ్బారావు; 'ఒంటరి' : లక్ష్మీరాఘవ్'** – *కథలను బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకి అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను ఆయా కథకులకు పంపడం జరిగింది.* *– సంపాదకుడు*

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 18. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 19. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 27. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 28. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 30. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 31. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 33. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 34. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 35. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 36. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 41. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | దాసరి సుబ్రహ్మణ్య కథలు | 39 కథలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 43. | అగ్నిమాల *(పిల్లల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 60-00 | రు. 60-00 |
| 44. | మృత్యులోయ *(పిల్లల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 150-00 |
| 45. | మనిషి మరక | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 60-00 |
| 46. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# ముని

ఉదయం లేవగానే పేపరు చదవటం అలవాటు,

ఈమధ్య పేపరులో ముఖ్య వార్తలకన్నా ఉద్యోగ వార్తలే ఎక్కువగా చూస్తున్నాను.

ఏం చెయ్యను?

ఎదిగిన కొడుకు చదువు పూర్తయ్యి వచ్చిందనుకున్న ఉద్యోగం ఆగిపోయి, ఇంట్లో నిస్సహాయంగా కూర్చుంటే ఏ తండ్రి హృదయం తరుక్కుపోదు!

మా బాబు యమ్.సి.ఏ. ఫైనల్ ఇయర్‌లో వుండగానే సత్యం కంప్యూటర్స్ వారు జాబు మేళా పెట్టి సెలక్టు చేశారు.

ర్యాంకులో పాసయ్యాక 6 నెలలు ట్రేనింగు కూడా ఇచ్చారు.

ఇక జాబులో జాయినవ్వటమె అనుకున్న సమయంలో రామలింగరాజు మా బాబు ఆశలపై బాంబు వేశాడు.

కంపెనీ ఉంటుందా? ఉన్న ఉద్యోగాలు వుంటాయ ఊడుతాయ అన్న అయోమయ పరిస్థితి.

మావాడు చాలా నిరాశలో పడిపోయాడు.

అప్పటి నుండి నాది ఒక్కటే ధ్యాస. పేపరులో ప్రకటనలు చూడటం, ఇంటర్నెటులో వెదకటం.

ఉదయం టీ తాగి ఆనాటి సాక్షి పేపరు చేతిలోకి తీసుకొని ప్రకటనల కోసం పేజీలు తిరగవేయసాగాను.

ఓ పేజీ నిండా వేసిన ప్రకటన. అందులో పెద్ద పెద్ద అక్షరాలతో ఓ వార్త. అది చదవగానే నా కళ్ళు ఆశ్చర్యంతో విప్పారాయి.

“ముని విజయానికి కారణం బాబు” అన్న వాక్యంతో ఫోటో. ఆ ఫోటోలో అందమైన గిరిజాల జుట్టుతో ఓ మధ్య వయసు వ్యక్తి.

అదే నవ్వు! ఆ అందమైన గిరిజాల జుట్టు గుండ్రని ఆ ముఖానికి ఎంతో వన్నె తెచ్చింది.

నా గుండె వేగం పెరిగింది. ఆనందంతో స్పృహ తప్పేలా ఉన్నాను.

నా ముని!

నా తమ్ముడు!

నన్ను ‘అన్నా’ అని ఆప్యాయంగా పిలిచే నా చిన్ననాటి స్నేహితుడు. సందేహం లేదు. ముని విజయానికి కారణం బాబు అని రాసారె – ఆ బాబు నేనె.

ఆత్రంగా మిగతా వివరాలు చదవసాగాను.

చదువుతూనె గతంలోకి వెళ్ళిపోయింది నా మనస్సు.

❖ ❖ ❖

నల్లగొండ జిల్లా మారుమూల గ్రామం గూడూరులో నేను, ముని జన్మించాము.

నేను పట్వారి కొడుకుగా, ముని మా పాలేరు మరియదాసు కొడుకుగా.

ముని చిన్ననాటనే తన చురుకుదనంతో, జ్ఞాపకశక్తితో అందరిని ఆశ్చర్యపరిచేవాడు.

వూళ్ళోవున్న రామాలయపు మైకులో వినిపించే ఉదయపు భక్తి గీతాలన్ని రాగంతో మూడో ఏటనె మదురంగా పాడేవాడు.

పొరుగునవున్న కమ్మగూడెం చర్చిలో వేసె క్రీస్తు పాటలు కూడ అంత కమ్మగా అతని గొంతులో వినిపించేవి.

నేను మునికన్నా ఏడాది పెద్ద. వాని తెలివితేటలకు ఆశ్చర్యపోయెవాన్ని. విచిత్రమేమిటంటే ఎన్నడూ అసూయ కలగలేదు.

పుట్టుకతో హిందువైన మల్లయ్య కొడుకుకోసం క్రైస్తవ మతంలో చేరాడు. మరియదాసు అయ్యాడు.

కొడుకును పెద్ద చదువులు చదివించే స్థోమతలేక, కాన్వెంటు స్కూల్లో చదివించాలని, చర్చిలోవున్న కాన్వెంటులో ఉచితంగా చదవాలంటే మతం మార్చుకోవటం ఒక్కటే మార్గమని మల్లయ్య కాస్త మరియదాసుగా మారాడు.

మల్లయ్య గ్రామంలో వీధిభాగోతాలు శ్రద్ధగా చూసేవాడు. ప్రతి పురాణంలో మునుల గొప్పతనం గురించి విని ఆశ్చర్యపోయేవాడు. సాక్షాత్తు భగవంతుడు వారి భక్తికి మెచ్చి కోరిన వరాలు ఇవ్వటం, మునులు యదేచ్ఛగా దేవలోకాలు తిరిగి రావటం, ఇదంతా విన్న మరియదాసుకు మునులు చాలా గొప్పవారన్న అభిప్రాయం ఏర్పడింది.

దేవున్ని శపించే శక్తి వుంటుంది మునుల మంత్రాలకు అని గుడి పూజారి చెప్పినపుడు మంత్రమంటే ఏమిటయ్యా? అని ఆనాటి మల్లయ్య పూజారికి తన సందేహం తెలిపాడు.

మంత్రమంటే గొప్ప చదువులు చదివిన (వేదాలంటే అర్థంకాదని) గొప్ప జ్ఞానికి అబ్బే శక్తి అని చెప్పాడు పూజారి.

మంత్రం గురించి ఆనాటి మల్లయ్యకు కాని, ఈనాటి మరియదాసుకు కాని అంతకంటే వివరణ అవసరం లేదు.

నా కొడుకు కూడా అంతటి గొప్పవాడు కావాలని మల్లయ్య మతం మార్చుకునే సమయంలో కొడుకు పేరు ముని అని పెట్టమని ఫాదరుతో పట్టు పట్టి పెట్టించాడు.

విషయం తెలుసుకున్న ఫాదరు నవ్వి అట్లాగె అని “మునిప్రభుదాసు” అని ఏసు సమక్షంలో ప్రకటించాడు, వాడుకలో మునిగా స్థిరపడింది. నేను చర్చి కాన్వెంటులో చేరాను.

# సంక్రాంతి పెద్ద కథల పోటీలో రు.2500/- బహుమతి పొందిన కథ!

మునికున్న తెలివితేటలు, పాడే పాటలు, ఆడే ఆటలు అందరినీ అబ్బురపరిచేవి. చర్చి పండగలన్నిటిలో ముని ప్రత్యేక ఆకర్షణ. ఏసును కీర్తిస్తూ ముని పాడేపాటలు వినటమంటే ఆ గూడెం ప్రజలకు ఎంతో ఇష్టం. ఎప్పుడో తాతలనాడు ఆంధ్ర నుండి వచ్చి భూములు కొని స్థిరపడ్డారు. అందరూ క్రైస్తవ మతం ఆచరించేవాళ్ళే.

ముని ఎంతో ఆప్యాయంగా అందరినీ పలకరించేవాడు. ముని గిరిజాల జుట్టు వాని గుండ్రని ముఖానికి ఎంతో అందానిచ్చింది. నల్లని ముఖాన వెన్నెలలాంటి తెల్లని నవ్వు.

కాన్వెంటుకు ఉదయాన వెళ్ళి సాయంత్రం వచ్చేవాళ్ళం.

❖ ❖ ❖

అమ్మ పేరు యశోద. పురాణాలనాటి యశోదలో వున్న దయ, ప్రేమ అన్నీ మా అమ్మలో వున్నాయి.

మునిని పాలేరు కొడుకులా చూడలేదు. వాని తెలివితేటలు అమ్మను ఆనందంలో ముంచేవి.

ముని పాడే భక్తిగీతాలు వినటమంటే అమ్మకు ఎంతో ఇష్టం. రాముని పాటలు విని ఎంత ఆనందించేదో, క్రీస్తు పాటలు కూడ అంత ఆప్యాయంగా వినేది.

ఆ విష్ణుమూర్తి ఆనాటి అవసరాలను తీర్చటానికి వివిధ ప్రాంతాలో వివిధ రూపాల్లో జన్మించాడు, అన్ని మతాలు ఒక్కటే అని చెప్పేది అమ్మ, ఆ విధంగా గీతాసారాన్ని ఒక్క వాఖ్యలో అమ్మ వివరిస్తే ఆశ్చర్యంగా అమ్మ వైపు నేను, ముని చూశాము.

మునితో "నువ్వు నల్లనయ్యవురా! మా శేషుబాబు(నా పూర్తి పేరు శేషగిరిరావు) నీ అన్న. అలనాటి బలరాముడు, శ్రీకృష్ణుడులా మీరు కలిసివుండాలి" అనేది.

''అమ్మగారు'' అని పిలిచే మునితో ''అమ్మా'' అని పిలిపించుకుంది. నన్ను పిలవాలనుకుంటే "మునీ! అన్నను పిలువు" అనేది.

ఆ విధంగా ముని నాకు తమ్ముడయ్యాడు. "అన్నా" అని ముని ఆప్యాయంగా పిలిచే పిలుపు ఎంతో మధురంగా వినిపించేది.

మునిని నా గుండెల నిండా ప్రేమనింపుకుని "తమ్మీ" అనేవాన్ని.

ముని ఉదయం స్కూలు బ్యాగుతో మా ఇంటికి వచ్చేవాడు. అమ్మ ఇద్దరికి సరిపోయెలా పెద్ద టిఫిన్ బాక్సులో టిఫిన్ పెట్టి ఇచ్చేది.

మునిని పిలిచి టిఫిన్ బాక్సు వానికిస్తూ "మునీ! నువ్వు అన్న ఇద్దరు టిఫిన్ మిగల్చకుండా తినాలి" అని చెప్పేది.

నేను తిండిలో చిన్ననాటి నుండి కాస్త అర్భకం. ముని "అన్నా నువ్వు తింటేనె నేను తినేది" అని పంతంపట్టి నాచేత తినిపించేవాడు.

నేను లెక్కల్లో చాలా మబ్బు. కరణం బిడ్డనై లెక్కల్లో వెనకబడటం చాల నామోషిగా వుండేది. ముని లెక్కల్లో చాలా చురుకు.

ముని నాకంటె ఓ క్లాసు తక్కువగా కాన్వెంటులో చేరాడు, మా వూరి స్కూలు నుండి ఈ వూరికి మారినపుడు రాని ఆలోచన నా గురించి ఫాదరుతో పట్టుపట్టి నా క్లాసులోకి ప్రమోటు చేయించుకున్నాడు.

నాకు లెక్కల గురువు మునే. నేను లెక్కలు చేసేదాకా నాతో ఓపిగ్గా కూర్చుని, నాతో పాటు తను పూర్తిచేసి, మిగతా పాఠాలు చదువుకునే వాళ్ళం.

కొన్ని సంవత్సరాలు గడిచాయి.

అనుకోని సంఘటన మునికి నన్ను మరింత దగ్గర చేసింది. అమ్మ అనారోగ్యంతో క్షీణించసాగింది. ముని, నేను తలుచుకుని ఏడ్చేవాళ్ళం. మునికి అమ్మ అంటే ప్రాణం.

చిన్ననాటనె అమ్మను కోల్పోయిన ముని ఆ లోటు అమ్మతో తీర్చుకున్నాడు.

ఓనాడు అమ్మ నన్ను, మునిని మంచంమీద పడుకునే దగ్గరకు రమ్మని సైగ చేసింది.

ఆరోజు అమ్మ ముఖంలో చెప్పలేనంత దిగులు.

మునితో "ముని! అన్నను వదలకు. వాడు అమాయకుడు. నీ ముఖంలో రాచకళ వుంది. దేవుడు నిన్ను గొప్పవాన్ని చేస్తాడు. నీకు తెలివితేటలు పుట్టుకతోనె వచ్చాయి" అని అంటూ నా చేయి ముని చేయి రెండు కలిపి పట్టుకుంది.

మునికి ఆ మాటలు ఎంతవరకు అర్థమయ్యాయొ కాని 9 సంవత్సరాల నాకు వింతగా అనిపించాయి. "ముని నన్ను ఎందుకు వదులుతాడు?' అనుకున్నాను.

ముని నల్లని ముఖాన కన్నీటి చారలు.

"అమ్మా!" అన్న ఒక్క మాటె వాని నోటి నుండి వచ్చింది. ఆ ఒక్క మాటలోనే అమ్మకు కోటి అర్థాలు తట్టాయి.

నీరసించిన ఆ ముఖంలో చిన్న నవ్వు.

తృప్తిగా కళ్ళు మూసుకుని మా చేతులు వదిలిపెట్టింది.

అదే మాకు అమ్మ చివరిచూపు.

ఉదయం చూస్తె అమ్మ మంచం మీద పండుకున్నది

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఉప్పునూతుల నరసింహారెడ్డి

# అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.....



*(గత సంచిక తరువాయి)*

**- 2 -**

ట్రావెల్ కిట్ మెడలో వేసుకొని రూప్‌మేప్ ఓసారి చూసుకొని బయలుదేరింది ఈగమ్మ.

ఒకరాత్రి ఒక పగలూ ప్రయాణం చేసి 'శిధిలనగరం' చేరుకున్నది. జనసంచారం లేదు. ముప్ఫై మూడంతస్తుల భవనాల్లో మూడంతస్తులపైన ముప్ఫై అంతస్తులు భూమిలోనూ ఉన్నాయి – పాంచ్ మీనార్ ఏక్‌మీనార్ అయి. అదీ ఇప్పుడా రేపా అన్నట్టుంది. రహదారుల మీద మరుగు కాల్వలు ప్రవహిస్తూ ఈగమ్మకు కన్నుల విందు చేశాయి!

ఆ శిథిలనగరం మొత్తంలో తనకు నచ్చిన దృశ్యమొకటే! ఆ ప్రవాహంలో తనివితీరా ఓలలాడి ప్రయాణపు బడలిక తీర్చుకొని, వచ్చిన పని గుర్తురాగా ఊరుకు ఉత్తరంగా ఉన్న 'కంచుకోట' ముఖద్వారాన్ని సమీపించింది. కోట తలుపులు బోర్లాగా తెరిచే ఉన్నాయి. కాపలా వాళ్ళు లేరు. ఈగమ్మ యధేచ్ఛగా కోటలో ప్రవేశించి, రాజమందిరం చేరుకొన్నది. రాజప్రాసాదం అంతా తిరిగి చూసి రాణిగారి అంతఃపురం చేరుకుంది. అక్కడ శిథిలావస్థలో వున్న హంసతూలికా తల్పాల మీద మూడు మానవాకారాలు సజీవ నిర్జీవంగా పడివున్నాయి!

ఈగమ్మ ఆశ్చర్యంగా, "మీరే నా 'ముగ్గురు మాంత్రికులు!'" – ఉక్కిరిబిక్కిరయిపోతూ అడిగింది.

"అవును! మేమే! ఆ ముగ్గురు మాంత్రికులం! నువ్వెవరూ? ఇక్కడేం పని నీకు?" అని మధ్య మంచం మీదున్న మాంత్రికుడు మంత్రదండాన్ని అందుకోబోగా చెయ్యి పైకి లేవలేదు! పెద్దగా ఓ మూలుగు మూలిగి, 'నువ్వేందిక్కడ?' అన్నట్టు కళ్ళతోనే ప్రశ్నించాడు ఒకనాటి మహా మాంత్రికుడు.

ఈగమ్మ చెప్పింది తన కథ వివరంగా.

వింటూనే లేచి కూర్చున్నారు ఉత్ప్రేక్షగా ముగ్గురు మాంత్రికులు.

"మీకెందుకీ దీనావస్థ?" అడిగింది ఈగమ్మ.

"అన్నపానీయాలు లేవు మాకు ఏడాదిగా?" చెప్పాడు చిన మాంత్రికుడు.

"మంత్రతంత్రాలు నేర్చిన మాంత్రికులు, మీరు ప్రజల మీద ప్రయోగించి బతకొచ్చుగా?" రెక్కలాడిస్తూ అన్నది.

"మేము పెట్టే బాధలు భరించలేక తట్టుకోలేక ప్రజలు తరలి వెళ్ళారు!" రెండో మాంత్రికుడు అన్నాడు.

"అందుకే ఇది శిథాలనగరం అయింది!" – మూడో మాంత్రికుడు మూలిగాడు.

"మా రాజ్యం వచ్చి ఉండాల్సింది!" – ఉచిత సలహా ఇస్తూ కళ్ళు తిప్పుకొన్నది ఈగమ్మ.

"విన్నాం! విన్నాం! మీ రాజ్యాన్ని గురించి! మీ భక్తి బాబాలంతా మంత్రగాళ్ళేనంటగా? ఊరికొక బాబా వున్నాడటగా? అదియునుగాక జనం ఎన్నుకున్న దేశమేలుతూన్న ఐదు వందల నలభై ముగ్గురూ మంత్రగాళ్ళేననీ, మళ్ళీ వాళ్ళెన్నుకున్న నూరుమందీ మంత్రగాళ్ళనీ కూడా విన్నాం. దేవుడు మేలుచేస్తే ఇరవై ఐదు సామంత రాజ్యాలను, ఏడు సబ్ సామంత రాజ్యాలు ఏలుతున్న వేలాది నాయకులు ప్రజలెన్నుకున్న మంత్రగాళ్ళేనని వినికిడి! ఇంకా చెప్పవలసి వస్తే ప్రస్తుతం మీ రాజ్యంలో అడుగుకొక సాధారణ మంత్రగాడు, గజానికొక హైటెక్ మంత్రగాడు పుట్టుకొచ్చి తమ తమ తరతరాల అభివృద్ధికి పాటుపడుతున్నారని అశరీరవాణి చెప్పగా విన్నాము. అలాంటి మీ రాజ్యంలో మేమెందుకు పనికొస్తాం! మా మంత్రతంత్రాలు ఏమి పనిచేస్తయ్ చెప్పు?

వాసిరెడ్డి నారాయణరావు

నువ్వేలాగూ మా మానసిక తండ్రి దర్శనార్థం వెళ్తున్నావు గదా? మా దీనావస్థ వివరించమని నా ప్రార్థన. మేఘసందేశం, గబ్బిళ సందేశం మీకు కొత్తేం కాదు గదా? నీది ఈగ సందేశంగా భావించి భావి కాలంలో భావకవులు పాటలు రాసి నీ పేరు ఆచంద్రతారార్కంగా.....”

“ఆగాగు పూర్వ మహామాంత్రికా! పేరు మర్చిపోయి నే నేడుస్తుంటే, నువ్వేమో నా పేరు ఆచంద్రతారార్కం అంటూ హంసగానం చేస్తున్నావ్. ముందు నేను మీ పితామహుడి దగ్గరకు చేరే మార్గం చెప్పు!” అంటూ హైరానాపడిపోయింది ఈగమ్మ.

“సరే! ఇలా వచ్చి కూర్చో! శ్రద్ధగా విను!”

ఈగమ్మ ఎగిరొచ్చి మహామాంత్రికుడి ముందు వాలి, “సరే! ఆ కథల దాసుని కథ చెప్పు! ఊఁ కొట్టాను!” అంది రెక్కలాడిస్తూ.

“ఊఁ! కొట్టేవాళ్ళు లేక కథలు చెప్పడం ఎప్పుడో మానేశారు మా జానపదులు!” – మంత్రదండం గాల్లోకి విసిరేస్తూ అన్నాడు మాంత్రికుడు.

“మరి! మా రాతగాళ్ళు చదివేవాళ్ళు లేకపోయినా కథలు రాస్తూనే ఉన్నారే!” – గాల్లో గిరికీలు కొట్టూ అన్నది ఈగమ్మ.

“దాన్నే సా? ‘సాహిత్య కృషి’ అంటారు మీవాళ్ళు! అవునా?”

“సాహిత్యసేవ అని కూడా అంటారు” – ఏదో గుర్తొచ్చి ముసిముసిగా నవ్వుతున్న ఈగమ్మను చూసి, “ఎందుకానవ్వు?” అని అడిగాడు మూడో మాంత్రికుడు.

“గిట్టని వాళ్ళేమంటారో గుర్తొచ్చి?”

“ఏమంటారేంటి?” – ముగ్గురు మాంత్రికులు ఒకేసారి అడిగారు.

“ఛీ! పాడు! పరాయి మగాళ్ళ ముందు ఆడవాళ్ళు మాట్లాడ వలసిన మాటలు కావులే మాంత్రికా! మా పిత్రుసమానుడైన

(మిగతా భాగం పత్రికలో చదవండి)



# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

వదహారణాల పరికిణీ పిల్ల చెరువు గట్టున ఝూమ్మని ఉయ్యాల ఊగుతుంటే, వేసుకున్న వల్లెవాటు చిరుగాలికి చెదురుతున్న దృశ్యం చూసిన ఏ యుక్తవయస్కుడైనా లొట్టలు వేసుకుంటూ కళ్ళప్పగించి చూసి తరింపక తప్పదుగదా!

అదిగో –

అలా పిల్లతెమ్మరలా ఆంధ్రపాఠకలోకాన్ని మత్తెక్కిస్తూ కాలిపట్టాల సవ్వడితో ఆవిర్భవించింది 'జ్యోతి' – జనవరి 26, 1963న.

అది ఒక పత్రికే! కానీ –

ప్రేమ, ఆప్యాయత, ఆపేక్ష, అనురాగం, ఆకర్షణ, ఆత్మీయానుబంధం సహజంగా కుటుంబ సభ్యుల మధ్యా – అంతగా అయితే మరీ దగ్గిర మిత్రుల మధ్యా – చోటుచేసుకుంటూ ఉంటాయి. ఇవన్నీ ఒక పత్రిక పట్ల ఏర్పడ్డం అరుదు. అ అరుదైన అనుభవాన్ని ఎందరో పాఠకులకు పంచి యిచ్చింది 'జ్యోతి' – అందులో నేనూ ఒకడ్ని కావడంలో ఆశ్చర్యం ఏముంది? ఆ బంధం ఆ నాటి నుండీ చాలా చాలా ఏళ్ళు సాగడమే విశేషం!

అప్పటికి 'యువ' మాస పత్రిక ప్రారంభమై మూడేళ్ళవుతుంది. పెద్దింటి ఆడపడుచులా వపాగారి వర్ణచిత్రామృతంతోనూ, మనసును బరువెక్కించే కథలతోనూ వచ్చేది. అలాంటి తరుణంలో మనసును ఆహ్లాదపరిచే 'జ్యోతి' కుర్రకారును మంత్రముగ్ధుల్ని చేయడంతో ప్రారంభ సంచిక విడుదలైన ఐదారు రోజుల్లోనే కాపీలన్నీ హాట్‌కేకుల్లా అమ్ముడు పోయేయిట. మళ్ళీ ముద్రిస్తారనే రూమర్ వచ్చిందిగానీ అది నిజమైందో లేదో ఎవరి కెరుక?

## తొలిమాట

మదన్ మోహన్ సంగీతం మీ కిష్టమేనా? పోనీ రాజేశ్వర్రావు పాటలు? వోడ్‌హౌస్ హాస్యం? చాప్లిన్ ట్రాజెడీ? డీసికా కామెడీ? కాళిదాసు కావ్యాలు? కృష్ణశాస్త్రి వాక్యాలు? నెహ్రూ పర్సనాలిటీ? మనిషిలోని ఎటర్నల్ నావెల్టీ?

ఇవన్నీ మాకెంతో ఇష్టం. మీకూ కూడా ఇష్టం కావడం మాకెంతో ఇష్టం. కొద్ది తేడాలున్నా ఫరవాలేదు. మీకు సి. రామచంద్ర సంగీతం నచ్చవచ్చు. లారెల్, హార్డీల హాస్యాన్ని మీరు మెచ్చవచ్చు. గాంధీజీ వ్యక్తిత్వాన్ని మీరు ఆరాధించవచ్చు. మేము ఏమీ అనుకోము. పైగా మీతో ఏకీభవిస్తాము.

ఈ తరవాత వచ్చే పేజీలు చూస్తే, పై జాబితా అంతా కాకపోతే కొంతైనా జ్ఞాపకం వచ్చేట్టు చేయాలని, మీకు ఆహ్లాదమో, దానికి రెండోవైపు ఆవేదనో, ఈ రెంటికీ మారు పేరైన రసానుభూతినో కలిగించాలని యత్నించాము. ఊహ మంచిదని మీ రొప్పుకుంటేచాలు, మీరు ఔననగల విధంగా ఫలితం సాధించడానికి ప్రతినెలా యత్నిస్తూనే వుంటాము.

ఒక ముఖ్యవిషయం : ఇప్పుడు మీ చేతిలో వున్న "జ్యోతి"ని మీ సొంత పత్రికగా భావించుకోండి. కావని ఎవరూ దెబ్బలాడ్డానికి వీల్లేకుండా కొనుట, చందాకట్టుట మొదలైన కట్టుదిట్టాలు చేసుకోండి ఆ విధంగా మీ ఆదరాభిమానాలను "జ్యోతి"కి నెలానెలా అందించండి.

మహామహుల్లాంటి సంపాదక వర్గం నిండుమనసుతో తీర్చిదిద్దిన 'జ్యోతి' కుర్రకారునే కాక ఇంటిల్లిపాదినీ ఆకట్టుకుంది. విషయసూచికకు 'కథా-కమామీషూ' అనే పేరు పెట్టడంలోనే గడుసుతనం ఉంది. మనసుకు పట్టే అపూరూపమైన



*అక్కినేని, నార్ల గారలతో 'జ్యోతి' తొలినాటి సంపాదకవర్గ సభ్యులు (ఎడమ నుంచి కుడికి) ::*
*కూర్చున్నవారు : నండూరి రామమోహనరావు ; అక్కినేని నాగేశ్వరరావు ; నార్ల వెంకటేశ్వరరావు; వే.వి. రాఘవయ్య*
*నిల్చున్నవారు : బాపు ; ముళ్లపూడి వెంకట రమణ ; వి.ఎ.కె. రంగారావు ; రావి కొండలరావు*

అద్భుత కథలతో ఆకట్టుకుంటూనే హృదయోల్లాస శీర్షికలెన్నింటినో అందించిన ఘనత 'జ్యోతి'ది మాత్రమే!

ప్రారంభ సంచిక ముఖచిత్రం చూసినపుడు ఓ పెద్ద అనుమానం ఒచ్చింది. సంపాదక వర్గంలో బాపు వుండి కూడా ఇంకెవరిదో బొమ్మ వేశారేంటని. దాని గూడార్థం చాలా కాలానికి కానీ తెల్సిరాలేదు – మనకి గురువులున్నట్లే, గురువులకు కూడా గుగ్గురువులుంటారనీ, వారిని వారు ఆ విధంగా గౌరవించుకుంటారనీనూ!

ఆ ప్రారంభ సంచికలో మహామహులైన కథకులతో పాటుగా నిలిచిన ఏకైక రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి. వీళ్ళగ్గానీ భవిష్య

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



# కల్పవృక్ష కథన కుతూహలం

## (The curious question of a Giving Tree)




ప్రపంచంలో ఉన్న అనేక మతాల్లో సంస్కృతుల్లో కల్పవృక్షం ప్రసక్తి కనిపిస్తుందీ దాని వల్ల కాని పని లేదూ అది ఉన్న చోట కరువు కాటకాలుండవూ అన్న ప్రశస్తి వినిపిస్తుందీ. కానీ కలదు కలదను నా వృక్షము కలదా లేదా అని ప్రశ్న వేస్కుంటే సమాధానం మాత్రం కష్టసాధ్యం. కల్పవృక్షమంటే కేవలం అత్యంత ఉపయోగకరమైన చెట్టూ అని ఉల్ఫాగా ఒక నిర్వచనంఁవిచ్చి, అది Africaలో ఉండే Balboa Tree అని వక్కాణించారు కొంత మంది చరిత్రకారులు. అదే సిద్ధాంతం మీద అటిటి పళ్ళూ అటిటాకులూ దూటా అన్నీ ఉపయోగించవచ్చు కాబట్టి అది మన అటిటి చెట్టూ అని ఋజువు చేశారు మా సైన్సు మాష్టారు. తాటి దూలాలూ మట్టలూ తాటి పళ్ళూ తేగలూ బుఱ్ఱగుంజూ మళ్ళీ మాట్లాడితే తాటి కల్లూ, పైనుంచి కింద దాకా లోపల నుంచి పైదాకా అన్నీ వాడచ్చు కాబట్టి కల్పవృక్షమంటే తాటిచెట్టే అని వాదానికి దిగేవారు సోషల్ మాష్టారు. సత్యకాలంలో ఆర్యావర్తంలో ఎక్కడా అటిటి చెట్లూ లేవూ తాటి చెట్లూ లేవూ మీటిద్దటి ఉద్దేశ్యాలూ తప్పూ అని అరిచే వారు తెలుగు మాష్టారు. రామ రామ లెంపలేసుకో అది అటిటి చెట్టూ తాటి చెట్టూ కాదు మఱేదీ కాదు, అది మేరు పర్వతమ్మీద ఉండేదీ దానికి రత్న కుసుమాలుండేవీ కనక ఫలాలుండేవీ మునులూ పుణ్యాత్ములూ దేవతలూ అడిగిన వరాలిచ్చేదీ అని చెప్తారు మన పెద్దలందరూ.

దేవతలే కాదు ఎవరడిగిన వరా లైనా ఇచ్చే Giving Tree అదీ, ఎక్కడో కాదు ఇక్కడే ఉందీ ప్రతి ఇంటా ప్రతి ఏటా ప్రతి Christmas కీ వెలుస్తుందీ అని ఋజువు చేస్తారు పాశ్చాత్యు లందరూ. పిల్లల సరదా కాదనలేక అమె రికాలో అందటితో బాటు మేమూ (Christmas) కల్పవృక్షం పెట్టటం మొదలు పెట్టాం, కృష్ణుడూ క్రీస్తుడూ "సబకో సమ్మతి హై భగవాన్" అనుకున్నాం. ఎంత సరదా ఐతే మాత్రం అదేఁవిటిరా అప్రాచ్యప్పనీ అని తిట్టాడు మా కన్నా పదేళ్ళ క్రిందే అమెరికా వచ్చిన మా అన్నయ్య జంధ్యంతో వీపు గోక్కుంటూ. అన్నయ్య చాదస్తం లెనస్తా అని అప్పట్లో నవ్వుకున్నాను గానీ ఇప్పుడు తెలుస్తోంది "పెద్దలాడిన మాట చద్దియన్నపు మూటా" అని.

అజ్ఞాని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.